నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీలు : కలెక్టర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లాలోని ప్రతి కళాశాలలో మాదక ద్రవ్యాలు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ జయేందిర బోయి అధికా రులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ హాల్‌లో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ అంటే మాదక ద్రవ్యాల నియంత్రణకు యాంటీ డ్రగ్ కమిటీ లు ప్రతి కళాశాలలో ఏర్పా టు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ నెల వారీగా సమావేశం జరపాలని, జెండర్ సెన్సిటివిటీపై అవగాహన కల్పించాలని సూచించారు. కళాశాలలో ఎవరైనా డ్రగ్స్, మత్తు పదార్థాల భారినపడిన వారిని గుర్తించాలని, ప్రతి కళా శాలలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని తెలిపారు, విద్యార్థులకు డ్రగ్స్‌బారిన పడ కుండా అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికా రులకు కళాశాలల ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్.పీ. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఇంటర్మీ డియట్ ఎడ్యుకేషన్ అధికారి కౌసర్ జహాన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా కె.కృష్ణ, ఎక్సైజ్, అటవీ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు, ఎస్వీఎస్ మెడికల్ కళాశాల, కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి : ఎమ్మెల్యే



హన్వాడ :గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపీ డీకే అరుణ, ఎం ల్ ఏ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగాన్నపల్లి గోండ్యాల మునిమోక్షం నాగినోనిపల్లి గ్రామా లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రారంభించారు. లింగాన్నపల్లి గ్రామంలో ఎస్ఆర్ ఈజీస్ పథకం కింద రూ.20లక్షల తో నూతనంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. గొండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్మించిన అదనపుగదులను ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు వారిని ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వరా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మునిమోక్షం గ్రామంలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గదులు , రూ.20 లక్షల తో మినీ ఆరోగ్య కేంద్రం , రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. నాగినోనిపల్లిలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో మూఢ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీ కార్యదర్శి సిరాజ్ ఖాద్రి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేం దర్, వేముల , కృష్ణయ్య , బీజేపీ మండల అధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య , నాయకులు మాజీ ఎంపీపీ వడ్ల శేఖర్ , కొండాపురం బాలిరెడ్డి , తహసీల్దార్ కిష్ట్యానాయక్ ,ఎంపీడీఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డీ.ఎస్.పీ వెంకటేశ్వర్లు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



సైబర్ నేల్ నేరాగాలు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ కాల్స్ చేసి మీ పర్సనల్ డీటెయిల్స్ తెలుసుకునేందుకు మీపై కేసులు నమోదయినాయని బెదిరిస్తూ యూని ఫాంలో ఉండి డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెడుతున్నారని మన చట్టంలో డిజిటల్ అరెస్టులు ఉండాలని డీ.ఎస్.పీ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సైబర్ జాగృక్త దివస్" లో భాగంగా జిల్లా కేంద్రం స్వామీ వివేకానంద డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ డీఎస్పీ సుదర్శన్ రెడ్డిలు ప్రత్యేకంగా డిజిటల్ అరెస్టు మోసాలపై వివరించారు. సైబర్ నెరగాళ్ళు గుర్తు తెలియని కాల్స్ చేసి మీ ఆధార్ కార్డ్ లేదా మీ ఫోన్ నెంబర్ లేదా మీ బ్యాంక్ అకౌంటు నెంబర్, మనీ లాండరింగ్ , డ్రగ్ ట్రాఫికింగ్ , సైబర్ నేరాలలో మీరు ఉన్నారని బెదిరించి వాట్సప్ కానీ స్కైప్ ద్వారా గాని వీడియో కాల్స్ చేసి ప్రభుత్వ అధికారుల యూనిఫార్మ్ లు ధరించి నకిలీ ఎఫ్ ఫైర్ చూపిస్తూ, నెంబర్ లు, నకిలీ అరెస్ట్ వారెంట్ లు , నకిలీ కోర్టు ఆర్డర్ లు చూపించి చూపించి భయపెడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. చట్టంలో"డిజిటల్ అరెస్ట్ ఉండవని పేర్కొన్నారు.అమాయకుల బ్యాంక్ అకౌంట్ లలో నుంచి వారి అకౌంటు లలోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయిం చుకునే ప్రమాదం ఉందన్నారు. అలాంటి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా www. cybercrime. gov.in కు ఫిర్యాదు చేస్తే సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మలబార్‌లో.. మైన్ డైమండ్ షో



మహబూబ్ నగర్ : ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ , డైమండ్స్ మహబూబ్ నగర్ షోరూంలో "మైన్ డైమండ్స్" షోని బుధవారం ప్రారంభించినట్లు షోరూం హెడ్ అఖిల్ నసీమ్ తెలిపారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతివేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబంధించిన మూల మైన సంస్థ అని తెలి పారు. మహ బూబ్ నగర్ షోరూంలో 5 రోజుల పాటు ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభర ణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సము దాయాన్ని అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ డైమండ్ షో లో భాగంగా, వజ్రాభరణాల కొనుగోలు పై వజ్రాల విలువలో 25శాతం వరకు తగ్గింపు, పాత వజ్రాభరణాల ఎక్స్చేంజి పై 100శాతం విలువను సొంతం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దా నాలను ఇచ్చామని దాని ప్రకారం..ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వ హణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం , వజ్రాలపై 100 శాతం విలువ. నూరు శాతం బీ.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధ్రువీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డైరెక్టర్ అఖిల్ నజీమ్, మేనేజర్స్ ఇమ్రాన్ , బాలు, నీరాజ్ గౌడ్ ,రీజియ సుల్తానా పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

యంగ్ ఇండియాకే బోల్ సీజన్-5 పోస్టర్లను యువజన కాంగ్రెస్ నాయకులు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో బుధవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అవేజ్ అహ్మద్ మాట్లాడుతూ ఆలిండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువత ఐవైసీ వెబ్‌సైట్‌లో ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, దేశంలో సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి పై 90 సెకండ్లతో కూడిన ఉపన్యాస వీడియోను అపలోడ్ చేయాలని కోరారు. ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంధ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు సంజీవరెడ్డి, ఇంతియాజుద్దీన్, మహబూబ్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షులు సల్మాన్, జడ్చర్ల అసెంబ్లీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ముస్తాక్ అలీ, వంశీ, పవన్ కల్యాణ్, శ్రీశైలం , గణేష్, కృష్ణ, నీలకంఠ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ - నవాబ్ పేట

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, స్మార్ట్ ఫోన్ వినియోగదారులు పలురకాల సూచనలు, సలహాలు పాటిం చాలని ఎస్ఐ విక్రమ్ సూచించారు. ఈ సందర్భంగా మైసమ్మ దేవాలయ ప్రాంగ ణం లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ మొబైల్ ఫోన్లకు అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు,ఈ మేయిల్స్, లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సైబర్ నేరస్తుల నుంచి వచ్చే కాల్స్ మెసేజ్లు క్లిక్ చేయవద్దని చెప్పారు. అనుమానాస్పద కాల్స్ సందేశాలపై cybercrime.gov.in లో తక్షణమే ఫిర్యాదు చేయాలని, సైబర్ నేరస్తులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో ఈ నెల 10 నుంచి 14వ తేదీ వరకు జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి అండర్-17 హ్యాండ్ బాల్ పోటీలకు స్థానిక లిటిల్ స్కాలర్స్ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బి. పారిజాత ఎంపికైంది. పాఠశాల చైర్మన్ అరుంధతిరాయ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చాటాలని కోరారు. పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల విద్యార్థులు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎగిరిపోయిన కాస్తు కాలం

- నాడు ధరణి, నేడు భూభారతి పేరుతో గైరాన్ భూములకు ఎసరు
- ఫారెస్టు, దేవాదయ భూములపై నిఘా కరువు
- చట్టం ఏదైనా పేదలకు ఒరిగేది సున్నా

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు రెవెన్యూ భూముల్లో కాస్తు కాలం కీలకంగా ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాస్తు కాలం ఎగిరిపోయింది. దీంతో కౌలు రైతులు, పొలం సాగు చేసుకునే వారికి అన్యాయం జరుగుతోంది. కొంతమంది భూములు కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు లేక రిజిస్ట్రీ చేసుకోరు. అయితే కాస్తు కాలంలో సాగుదారు పేరుంటే కొనుగోలు చేసిన భూమిపై రైతుకు హక్కు ఉంటుంది. బీఆర్ఎస్ ధరణిలో పొందు పరిచినట్లుగానే కాంగ్రెస్ సైతం కాస్తుకాలం ఎగరగొట్టి సన్న చిన్న రైతులకు తీరని అన్యాయం చేసిందని పలు పార్టీలు , రైతు సంఘాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ధరణీ చట్టం వచ్చిన తర్వాత రైతులకు అనేక కష్టాలు వచ్చాయి. తన సొంత పొలంలోనూ... రైతులు పరాయి వారుగా మా రారు. సాంకేతిక కారణాల వల్ల తప్పులు దొర్లితే వాటిని సరిదిద్దే వెసలుబాటు ధరణీలో లేదు. అందుకే ధరణీ ప్రక్షాళన చేయాలని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బావించింది. కాంగ్రెస్ వారు సైతం కాస్తుకాలం విషయంలో ధరణి విధానాన్నే కొనసాగించడం దారుణమనే విమర్శలు వస్తున్నాయి. ఏళ్లతరబడి తిరిగినా పరిష్కారం కాని భూ సమస్యల వల్ల అనేక మంది రైతులు ఆందోళనలో ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 3,35,863 ఎకరాల సాగు భూమి ఉంది. ఇక్కడ 55 వేల ఎకరాలు ధరణీ వల్ల కోర్టు కేసుల్లో ఉంది. నారాయణపేట జిల్లాలో 4,29,082 ఎకరాలు ఉంటే 40 వేల ఎకరాల భూమి వివిధ కారణాల చేత రైతులకు పట్టాలు కాలేదు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 5,28,279 ఎకరాలు ఉండగా ఇక్కడ 67890 ఎకరాల భూమిని చిక్కుల్లో ఉంది. వనపర్తి జిల్లాలో 2,41,726 ఎకరాలు, గద్వాలలో 254378 ఎకరాలు సాగు భూమి ఉంది. అధికారిక లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో 3లక్షల 50 వేల ఎకరాల భూముల్లో రైతులు పరాయి వారుగా మారారు. విరాసత్ చేసుకునే రైతులకు ఎకకాల మ్యూటేషన్ రద్దు చేసింది. చనిపోయిన వారి కుటుంబాలకు నోటీసులు జారీ చేసి వారంత సమ్మతం తెలిపితేనే రిజిస్ట్రేషన్ చేస్తారు. వారం పది రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇలా అయితే అనేక మంది కుటుంభ సభ్యులు అబ్యంతరం తెలిపి నిజమైన వారసులకు అన్యాయం జరిగే అవకాశాలు ఉన్నాయి. లేని సమస్యలను సృష్టించే అవకాశాలు ఉన్నాయనే విమర్శలు లేకపోలేదు. ఆర్డీఓ స్థాయిలో అప్పీల్‌కు పోయినా.. నిజమైన రైతులు దళారుల చేతుల్లో లక్షలు ఖర్చు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. లోపభూయిష్టమైన రెవెన్యూ విదానాలకు తెరలేపినట్లుగా ఉంటుందనే విమర్శలు వస్తున్నాయి. 2014 జూన్‌కు 2కు ముందు సాదా బైనామా కాగితాలు ఉంటే వాటిని పట్టా చేసుకునే అవకాశాలు కల్పించారు. ఇందులో అనేక తప్పులు దొర్లే అవకాశాలు ఉన్నాయి. సాదా బైనామా చనిపోయిన వ్యక్తి పేరు మీద రాయించి దాన్ని సాదా బైనామా పేరుతో రిజిస్ట్రీ చేయించుకునే అవకాశాలకు తావిస్తోంది. దళారీ రెవెన్యూ వ్యవస్థకు ఆజ్యం పోసే వదంగా భూ భారతి మారే అవకాశాలు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు.





మాకు అన్యాయం జరిగింది..

నాకు కల్వకుర్తి మండలం లింగసాని పల్లి గ్రామ శివారులో 6 ఎకరాల సాగు భూమి ఉంది. కొందరు అబ్యంతరం చెప్పడంతో మా వారసత్వ భూమి రిజిస్ట్రీ ఆగిపోయింది. భూభారతి ద్వారా అయిన పట్టా చేయాలి.

- రాములు, గుట్టలపల్లి గ్రామం, తాడూరు మండలం, నాగర్‌కర్నూల్ .

నిజమైన రైతులకు అన్యాయం జరుగొద్దు..

ధరణి అయినా భూ భారతి అయినా నిజమైన రైతులకు అన్యాయం చేయొద్దు. కాస్తు కాలం ఉండాలి. గత పాలకుల మాదిరిగానే వ్యవహరిస్తోంది. 2014కు ముందు గాకుండా 2020 వరకు రాసుకున్న కాగితాల భూములకు క్రమబద్ధీకరణ చేయాలి. రెవెన్యూ వ్యవస్థలో అక్రమాలకు తావు ఇవ్వరాదు. దళారీ వ్యవస్థను ప్రోత్సహించరాదు.

- శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీ.ఎం. భట్టి విక్రమార్క మల్లు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుకు ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ప్రగతి భవన్ నుంచి మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు జనవరి 20 లోగా 150 ఎకరాల స్థలం గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జడ్చర్ల మండలం బాదేపల్లి సబ్ స్టేషన్ లో ఒక మెగావాట్ ఉత్పత్తికి 4 ఎకరాల స్థలం గుర్తించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్,లు పాల్గొన్నారు.



మెరుగైన సేవలదించేందుకు కృషి : ఎమ్మెల్యే

పవతెలంగాణ -మహబూబ్ నగర్

రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, అందుకు అన్ని రకాల వసతులు కల్పి స్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసు పత్రిలో జరిగిన అభివృద్ధి కమిటీ సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఆసుపత్రి లో రేడియాలజీ హబ్ ను, మాతా శిశు విభాగం (ఎంసిహెచ్) వార్డును, ఈఎన్టీ ఆపరేషన్ థియేటర్ ను, ఓటి కాంప్లెక్స్ ను మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆ యన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా పనిచేస్తున్న సమయంలో ఈ ఆసుపత్రి కేవలం 190 పడకలతో ఉండేదని, నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 490 పడకలకు ఈ ఆసుపత్రి ని అప్ గ్రేడ్ చేసుకొని మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసి, తిరుమల హిల్స్‌లో స్థలం ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని, నాడు రాష్ట్ర మంత్రిగా ఉన్న డీకే అరుణ కూడా సహకారం అందించారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా రెట్టింపు ఉత్సా హంతో పనిచేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మహబూబ్ నగర్ ఆసుపత్రిలో సేవలు హైదరాబాద్‌కు తగ్గ రీతిలో అందించే విధంగా భవిష్యత్తులో రాష్ట్రంలో నే ఉత్తమ ఆసుపత్రి గా మహబూబ్ నగర్ ఆసుపత్రి అభివృద్ధి చేయుటకు తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అత్యవసర పనులు నిమిత్తం రూ.10 లక్షల నిధులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ విజయేందిర బోయి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, డాక్టర్ సామ్యూల్, లయన్ నటరాజ్, డాక్టర్. జె.రాంమోహన్, డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణ, సూపరిండెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

రంగస్థల నటులకు స్మారక అవార్డులు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం దివంగత కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 84 వ జయంతి సందర్భంగా ఈ నెల 16వ తేదీన దుప్పల్లి శ్రీరామ్ , వరకవుల నరహరిరాజు లాంటి రంగస్థల నటులకు స్ఫూర్తిగా స్మారక అవార్డులు అందజేయడం గొప్ప విషయమని ప్రముఖ సీనియర్ న్యాయవాది వీ. మనోహర్ రెడ్డి తెలిపారు. బుధవారం రెడ్ క్రాస్ మీటింగ్ హాల్లో విలేక రులతో ఆయన మాట్లాడుతూ సంగీత, సాహిత్య నాటకానికి చెందిన వ్యక్తులను గౌరవించడం సంతోషదాయకం అన్నారు. పట్టణంలో ఏంతో మంది ఉన్న జేపీఎస్‌సీఈ కళాశాల వారు ఇలాంటి వ్యక్తులను ఎంపిక చేయడానికి మాకు అవకాశము కల్పించడం మేము కళాకారుల గొప్ప దానాన్ని గుర్తించి దుప్పల్లి శ్రీరామ్, వరకవుల నరహరిరాజు లాంటి రంగస్థల నటులను ఈ అవార్డులకు ఎంపిక చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బద్మి శివకుమార్ మాట్లాడుతూ దుప్పల్లి శ్రీరామ్, వరకవుల నరహరి రాజు ఇద్దరు నాటక రంగమునకు చెందిన వారని వారు నాటక రంగం, సాహిత్య రంగం అభివృ ద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. దేశ రాజకీయాలలో ఎంతో పేరు పొందిన స్వర్గీయ జైపాల్ రెడ్డి జయంతి రోజు వారికి అవార్డులు అందచేయడం ఎంతో గర్వ కారణమని అన్నారు. కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్ మాట్లాడుతూ 16-01-2025 దివంగత మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా కళాశాలలో సంగీత,సాహిత్య రంగంలో నిష్ణతులైన దు శ్రీరామ్ , వరకవుల నరహరి రాజులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్మారక అవార్డులు అందచేస్తామని తెలిపారు. అందులో భాగంగా వారికి సన్మాన పత్రం , రూ.25,000ల చెక్కును అందచేస్తా మని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల ఆవరణంలో ముగ్గుల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు.

మైసమ్మ దేవాలయ..

హుండీ ఆదాయం రూ.92, 815లు



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని కాకర్ల పహాడ్ గ్రామానికి సమీపంలో ఉన్న పర్వతా పూర్ మైసమ్మ దేవాలయ జాతర మహోత్సవాలను పురస్కరించుకొని గత ఐదు రోజులుగా జరిగిన జాతర సందర్భంగా వచ్చిన భక్తులు సమర్పించిన విరాళాలు బుధవారం అలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఎండోమెంట్ అధికారులు గ్రామ పెద్దలు నాయకుల ఆధ్వర్యంలో జరిగిన హుండీ లెక్కింపు చేశారు. రూ. 92, 815ల నగదు, 2.096 గ్రాముల బంగారం, 334.025 గ్రాముల వెండి రావడం జరుగిందని ఆలయ అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతర మహో త్సవాలను జయప్రదం చేసిన భక్తు లకు గ్రామ పెద్దలకు నాయకులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ గోపాల్ , సాయిబాబా , గ్రామ పెద్దలు నారాయణ రెడ్డి , పాశం నరెందర్ , శ్రీనివాస్ చారి, కృష్ణయ్య , మైనోద్దీన్ , నర్సింహులు, మాదవులు బక్క బాలయ్య , మల్లేష్ , రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల పేర్లతో టోర్నీ ఏర్పాటు అభినందనీయం

- డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు విశారధన్ మహారాజ్



నవతెలంగాణ - నవాబ్‌పేట

మహనీయుల పేర్లతో టోర్నీ ఏర్పాటు చేయడం అభినందనీయం అని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారధన్ మహారాజ్ అన్నారు. మంగళవారం నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో గత రెండు రోజులు నుంచి పూలే , అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ లో ఓపెన్ టు ఆల్ విభాగంలో కర్ణాటక, ఖమ్మం జట్ల మధ్యలో హోరా హోరీగా రాత్రి ఒంటి గంట వరకు జరిగిందని ఆర్గనైజర్స్ తెలిపారు. రూరల్ విభాగంలో చిన్న రేవల్లి షాద్ నగర్ జట్ల మధ్య పోటీ జరిగిందని వారు తెలిపారు.ఈ టోర్నీ ముగిం పు కార్యక్రమానికి ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. కొల్లూరు గ్రామం మారుమూల గ్రామం కాదని పూలే అంబేద్కర్ పేరున వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారంటే ఈ గ్రామంలో గొప్ప మహానుభావులైన పూలే అంబేద్కర్ సిద్ధాంతంపై వారిని స్ఫూర్తిగా తీసుకొని పనిచేసే నాయ కులు ఉన్నారని అన్నారు.దేశంలో బహుజనల బిడ్డలను క్రీడల పట్ల గుర్తించకపోవడం వల్ల క్రీడల్లో భారతదేశం ఎంతో వెనుకబడి ఉందని అన్నారు. బహుజన బిడ్డలను క్రీడల పట్ల గుర్తింపు ఇస్తే ప్రపంచంలోనే గుర్తింపు పొందే క్రీడాకారులు ఉంటా రని అన్నారు. క్రీడలు అంటేనే కుల, మత, రాజకీయల అతీతంగా నిర్వహించేదని వారు అన్నారు. క్రీడలతో స్నేహభావం మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని అన్నారు. పూలే , అంబేద్కర్ పేరున నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. టోర్నీలో గెలిచిన జట్లకు మెమెంటోలు, ప్రైజ్ మనీ అందజేశారు. రెండు రోజుల పాటు నిర్వహించిన టోర్నమెంట్లో రూరల్ విభాగంలో 28 జట్లు ఓపెన్ టు ఆల్ భాగంలో 18 జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఓపెన్ టు ఆల్ విభాగంలో మొదటి బహుమతి కర్ణాటక జట్టుకు రూ.30 వేల నగదుతో పాటు ట్రోఫీని, రెండో బహుమతి ఖమ్మం జట్టుకు రూ.15వేలతో పాటు ట్రోఫీని, మూడవ బహుమతి హైదరాబాద్ జట్టుకు రూ. పదివేలతో పాటు ట్రోఫీని, రూరల్ విభాగంలో గెలుపొందిన షాద్ నగర్ జట్టుకు పదివేల రూపాయలతో పాటు ట్రోఫీని, రెండవ బహుమతి చిన్న రేవల్లి జట్టుకు 5వేల రూపాయలతో పాటు ట్రోఫీని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. టోర్నీ నిర్వహణకు సహకరించిన గ్రామ పెద్దలకు, గ్రామ ఉద్యోగస్తులకు,యువకులకు, రెండు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన లక్ష్మీ నివాస ఇండస్ట్రీస్ గార్లకు,ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన గ్రామ యువతకు పూలే అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహరాజు,యాదయ్య గౌడ్,రమేష్ యాదవ్, నిర్వాహకులు విస్లావత్ చందర్ నాయక్, మమ్మద్ ఖాజామైనోద్దీన్,రమేష్, కృష్ణ గౌడ్, బుడ్డమోళ్ళ జంగయ్య,ఎదిర జగన్, పిట్టల నిరంజన్, సున్నాల కృష్ణయ్య, గౌరయ్య, గ్రామ పెద్దలు మోహన్ రెడ్డి,గోపాల్ గౌడ్,లింబ్య, ఎల్.ఎన్ స్వామి,ఎర్ర జగన్,సాయిబాబా,రిటైర్డ్ టీచర్ మజరుళ్ళ కొత్వాల్, తంగేళ్లపల్లి నరేష్,ఫిజికల్ డైరెక్టర్స్ సత్యనారాయణ రెడ్డి,పాషా,మల్లేష్,రాము క్రీడాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
వనపర్తి
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

'మున్సిపల్ బడ్జెట్‌ను పక్కాగా రూపొందించాలి'



నవతెలంగాణ-వనపర్తి రూరల్

2025-26 సంవత్సరానికి గాను మున్సిపల్ బడ్జెట్‌ను పక్కగా రూపొందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి జిల్లాలోని అన్ని మున్సిపల్ అధికారులతో, అకౌంట్స్ అధికారులతో బడ్జెట్ ప్రతిపాదనల తయారీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలు, వసూలు చేసిన టాక్స్‌లు, ఖర్చు చేసిన నిధులపై ఒక్కొక్క మున్సిపాలిటీ వారిగా సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పరిశుద్ధ కార్యక్రమాలు బాగా చేసేందుకు ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ టాక్సీ మొదలగునవి పకడ్బందీగా వసూలు చేయాలన్నారు. కొత్తగా ఇల్లు కట్టుకుంటున్న గృహాలను ఎప్పటికప్పుడు అసెస్మెంట్ చేసి పన్నులను వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు ఆయన ఆదేశించారు. ఆస్తి పన్ను పెండింగ్ అధికంగా ఉన్నవారికి నోటీసులు జారీచేసి పెరాలిటితో పాటు టాక్స్ వసూలు చేయాలని తెలిపారు. బిల్డింగ్ రెనోవేషన్, అదనపు ఫ్లోర్ కట్టుకున్న ఇల్లను గుర్తించి అసెస్మెంట్ రివైజ్ చేయాలని సూచించారు. కొత్త బడ్జెట్‌లో పారిశుద్యానికి వాహనాలు కొనుగోలు చేయటం, విద్యుత్ బిల్లులు చెల్లించడం వంటివి చేయాలని సూచించారు. మొత్తం సంపాదనలో 10శాతం గ్రీన్ బడ్జెట్‌కు కేటాయించి మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. మొక్కల్ని పెంచడంలో నిధులు సరిగ్గా ఖర్చు చేయడం లేదని, ఈసారి కచ్చితంగా ఖర్చు చేసి జిల్లాను హరితవనంగా మార్చాలని ఆదేశించారు. బడ్జెట్ ప్రతిపాదనలో సీడీఎంఏ ఇచ్చిన ప్రొఫార్మాలోనే రూపొందించాలన్నారు. కొత్తగా మున్సిపాలిటీల్లో కలిసిద గ్రామాల్లో నిబంధనల ప్రకారం నిధులు ఖర్చు చేసి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు శస్త్ర చికిత్సలు చేయించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, అందుకు నిధులు కేటాయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, అకౌంట్స్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎండి జబ్బర్



నవతెలంగాణ-పాన్‌గల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభి స్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బార్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బర్, మండల కార్యదర్శి ఏం.బాలయ్య నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప హామీలను అమలు చేయలేదన్నారు. రుణమాఫీ అసంపూర్తిగా చేసిందన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో చేపట్టే ఆందోళన పోరాటాల్లో కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు భరత్, భీమయ్య, జమలయ్య, వెంకటయ్య, సూర్య వంశం రాము తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18వేలు నిర్ణయించాలి

- యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య



నవతెలంగాణ-మదనాపురం

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి ఇవ్వాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ ఆసియాకు ఆశల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టులో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఇన్సూరెన్స్ 50 లక్షలు, మరణిస్తే మట్టి ఖర్చులు 50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని వెల్లడించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, పారితోషకాలలో సగం పెన్షన్ నిర్ణయించి ప్రతి సంవత్సరం 20రోజులు వేతనం తో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని గుర్తు చేశారు. ఆరు నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు సమస్యల పరిష్కారం కోసం జనవరి 10న ఎమ్మెల్యే జీఎంఆర్ ఇంటిదగ్గర ధర్నా చేపడతామన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ప్రమీల, నందకిషోర్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మంజుల, పుష్ప, అర్చన, చంద్రకళ, కాంచన, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

'పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి'



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు 100, మక్తల్ 150 పడకల ఆస్పత్రులుగా సామర్థ్యం పెంచాలని, అమరచింతలో నూతన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని నెలకొల్పాలని మక్తల్ సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం, మక్తల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, ఆత్మకూరు ఆస్పత్రి సీహెచ్‌సీ 100 పడకలకు, మక్తల్ సీహెచ్‌సీ 150 పడకల సామర్థ్య ఆస్పత్రులుగా పెంపొందించాలని, అమరచింత కేంద్రలో నూతన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని నెలకొల్పాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి కాంట్రా క్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల పడకుల సామర్థ్యం పెంపు, అమరచింతలో నూతన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మంజూరు అంశాలను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, ఉన్నత వైద్య శాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్

- కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-పెబ్బేర్

రైతు పక్షపాత ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పెబ్బేరు పురపాలక కేంద్రంలో సుభాష్ చౌరస్తానందు కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఫోటోలకు క్షీరాభిషేకం చేశారు. మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమాదనిరెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో క్షీరాభిషేకం చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. సంక్రాంతి పండుగ నుంచి రైతులకు రైతు భరోసా డబ్బులను జమ చేస్తారన్నారు. 2 లక్షల లోపు రుణమాఫీ ఇప్పటికే పూర్తి చేశామని, సంక్రాంతి నుంచి రైతు భరోసా, భూమిలేని రైతులకు రూ.12వేలు వారి ఖాతాలో వేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, కౌన్సిలర్ అక్కమ్మ, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, మోతే రాములు, ఆంజనేయులు బత్తుల కవిత, కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, బీరం రాజశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సత్యనారాయణ, వీరస్వామి నాయుడు, శివకుమార్, కోటేశ్వరరావు, వనం మల్లేష్, వెంకటయ్య గౌడ్, శేషన్న శివ సాయి, గంధం సునీల్, తదితరులు పాల్గొన్నారు.



రేమద్దుల గ్రామాన్ని ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బర్



నవతెలంగాణ-పానగల్

మండల పరిధిలోని రేమద్దుల గ్రామాన్ని ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలని డీసీఓ సూపర్డెంట్ కు సీపీఐ(ఎం) నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మాట్లాడు తూ పానగల్ మండలంలో 28 గ్రామ పంచాయతీలు 40వేల ఎకరాల సాగు భూమి ఉదన్నారు. మండల మొత్తంగా ఒక్కటే సింగిల్ విండో సొసైటీ ఉందన్నారు. మండలంలో రేమద్దుల గ్రామం అతిపెద్ద గ్రామం దాదాపు 6వేల ఎకరాల సాగు భూమి ఉంది. కిష్టాపూర్, సింగయ్య పల్లి, గుండె నాయక్ తండాలు, మాచుపల్లి గ్రామాలను కలిపితే 12వేల సాగు భూమి అవుతుందన్నారు. రాష్ట్ర మంత్రి కృష్ణారావు, డీసీసీబీ జిల్లా చైర్మన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామానికి ప్రాథమిక సహకార సంఘం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు గంటి వెంకటయ్య, భరత్, ఇట్ట బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక బృందాల ద్వారా..

సోలార్ ప్లాంట్ల ఏర్పాట్లను ముమ్మరం చేయాలి

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్రంలో నిరుపేద మహిళలను లక్షాధికారులను చేయడం లక్ష్యంగా స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. బుధవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు అంశంపై సహచర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసారి అనసూయ, కొండా సురేఖతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక బృందాల ద్వారా 1000 మెగావాట్లు



విద్యుదుత్పత్తి లక్ష్యంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి చెందడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లి, విజయవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకోసం ఒక్కో జిల్లాలో 100 నుంచి 150 ఎకరాల వరకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని సూచించారు. విద్యుత్, టీజీ రెడ్‌కో ద్వారా త్వరలో టెండర్లు ఖరారు చేస్తామన్నారు. ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని కలెక్టర్లు జనవరి 20వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. స్థల గుర్తింపు



పూర్తి అయిన తర్వాత బ్యాంకర్లతో మాట్లాడి సపోర్ట్ సిస్టంను ఏర్పాటు చేయాలని చెప్పారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లలో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్‌లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక బృందాల ద్వారా సోలార్ ప్లాంట్ల ఏర్పాటు విషయమై జిల్లాలో ఇప్పటికే 15ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిందని, మిగతా త్వరలోనే గుర్తిస్తామని బదులిచ్చారు. అదేవిధంగా బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని 20వ తేదీ లోపు పూర్తి వివరాలు సమర్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ ఉమాదేవి, డీఎల్‌పీఓ రఘునాథ్, అటవీ అధికారి నిఖిల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- రేవల్లి, గోపాల్‌పేట మండలాల్లో సబ్ స్టేషన్ల సందర్శన

నవతెలంగాణ-వనపర్తి

జనవరి 9న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు



భట్టి విక్రమార్క వనపర్తి జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం 9.30గంటలకు రేవల్లి మండలం తల్పనూర్ గ్రామంలో 33/11 కే.వి సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తారన్నారు. అనంతరం గోపాలపేట మండలంలో ఎదుట్ల గ్రామంలో 33/11 కే.వి సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కన ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో వనపర్తి మండలానికి చెందిన ఖాసింనగర్, చిమనగుంటపల్లి, మెట్టుపల్లి,నాగవరం గ్రామాలకు చెందిన(4) 33/11 కే.వి., పెద్దమందడి మండలానికి చెందిన పామిరెడ్డిపల్లి గ్రామ 33/11 కే.వి., గోపాల్‌పేట మండలం, చెన్నూరు గ్రామానికి సంబంధించిన 33/11 కే.వి., శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామానికి చెందిన 33/11 కే.వి మొత్తం 7 విద్యుత్ సబ్ స్టేషన్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం కలెక్టరేట్‌లో అధికారుల సమావేశం ఉన్నందున కార్యక్రమాలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని బుధవారం కలెక్టర్ వనపర్తి విద్యుత్ శాఖ కార్యాలయం, గోపాల్‌పేట మండలం ఎదుట్ల సబ్ స్టేషన్‌ను సందర్శించి ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, తిలక్ కుమార్ రెడ్డి, గోపాల్‌పేట ఎస్ఐ ఇతర అధికారులు కలక్టర్ వెంట ఉన్నారు.

గిరిజన పేద రైతులకు పట్టాలు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజు, ఎం.ఆంజనేయులు
- 500 ఎకరాల్లో తరతరాలుగా సాగు చేస్తున్న వైనం
- 10న రైతులతో కలిసి పాదయాత్ర చేయనున్న నాయకులు

నవతెలంగాణ-వనపర్తి



పాలకులు మారినా, పాలన యంత్రాంగం మారినా, ఈ కడుపేద గిరిజన రైతులకు భూపట్టాలు రాకపోవడం మూలంగా వీరి తలరాతలు మారలేదు. భూ భారతితోనైనా వీరి తలరాతనైనా మారునా? వనపర్తి జిల్లా గణపురం మండలం మామిడిమాడ గ్రామ రెవెన్యూ శివారు భూములను ఆ గ్రామ శివారులో ఉన్న గిరిజన తండాలైన వెనికి తాండ, మేడి భావితండ, ముందరి తండా, ఆముదం బండ తండా, చిన్న పీరుతాండ, మిట్య తండా, భీముని తాండాల గిరిజన కుటుంబాలు నాటి తరాల నుంచి నేటి తరం వారసుల వరకు దాదాపుగా 500 ఎకరాల భూములను సాగు చేస్తూ వస్తున్నారు. వీరు సాగులో ఉన్నప్పుడు నుంచి భూ సీలింగ్ చట్టాలు వచ్చాయి, భూదాన ఉద్యమాలు వచ్చాయి, భారత దేశ వ్యాప్తంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని జీవోలు కూడా వచ్చాయి, అనేక దఫాలుగా భూ పట్టాలు విడతలవారీగా వచ్చాయి, రెవెన్యూ చట్టంలో కూడా సాగులో క్రమం తప్పకుండా 12ఏళ్లపాటు వ్యవసాయం చేసిన రైతుకు పట్టాలు ఇవ్వాలని చట్టాలు వచ్చాయి, కాస్తుదారు, శిస్తుదారుగా రెగ్యులర్‌గా ఉన్నా, పట్టాలు చేయవచ్చన్నా జీవోలు కూడా వచ్చాయి, సాదా కాగితంపై కొనుగోలు చేస్తే, పట్టాలు చేయవచ్చన్న పద్ధతికూడా వచ్చాయి, అయినా ఈ ఏడు తండాల గిరిజనుల పేద రైతు కుటుంబాలకు మాత్రమే నేటికీ భూపట్టాలు ఇవ్వలేదు. కానీ అజ్ఞానాన్ని, మూఢనమ్మకాలను, రాజకీయ చైతన్యం లేని వీరిని తక్కువ కులపొల్లని అంటరాని వాళ్ళుగానే అధికార యంత్రాంగం గాని, రెవెన్యూ యంత్రం గాని, నేటికీ చూస్తా ఉన్నాయి జిల్లా యంత్రాంగం. ప్రభుత్వ పాలనపై విసిగించి రైతులే స్వచ్ఛందంగా భూపట్టాలివ్వాలని, మూడు నెలల క్రితం రెవెన్యూ సదస్సు కూడా జరిగింది. అయినా నేటికీ ఏడ వేసిన గొంగడి అడ్నే ఉంది. గతంలో చట్టసభల నాయకులు భూముల పట్టాల కోసం ప్రయత్నం చేసినా అది నేటికి కూడా ఆర్డీఓ ఆఫీసు, కలెక్టర్ ఆఫీసులో కాగితాల వరకే ఉన్నయి. మామిడి మాడ రెవెన్యూ శివారు సర్వే నెంబర్లు 366 నుంచి 414 వరకు దాదాపుగా 500 ఎకరాల భూములకు పట్టాలివ్వాలని జనవరి 10న వెనికి తాండ నుంచి వనపర్తి ఆర్డీఓ ఆఫీస్ వరకు వందలాది మంది గిరిజన రైతులతో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భూ పట్టాల సాధన కమిటీ మరియు తెలంగాణ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర జరుగుతుంది. ఈ యొక్క పాదయాత్రలో ఏడు తండాల సాగు భూముల కాస్తూ అనుభదారులుగా ఉన్న గిరిజన పేద రైతులు పాల్గొనాలని, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామాల పెద్దలు ఇతర ప్రయాసంగాలు కూడా ఈ పాదయాత్రకు సంఘీభావంగా మద్దతుగా పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వ పాలన యంత్రంగంపై, చట్టసభల ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి భూపట్టాలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాజు, ఎం.ఆంజనేయులు, తెలంగాణ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాల్య నాయక్, పట్టాల సాధన కమిటీ కన్వీనర్ కే.సక్రు నాయక్, ఆయా తాండాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటున్నారు.

చేయుత ఆశ్రమంలో ఎమ్మెల్యే జన్మదినం



నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులో గల చేయూత ఆశ్రమంలో బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి జన్మదినాన్ని ఆయన సతీమణి శారద విద్యార్థులతో కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలను, పెన్నులను పంపిణీ చేశారు.

పెబ్బేరు : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని కర్రెమ్మ గుడిలో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక కేంద్రంతో పాటు, మండలంలోని తోమాలపల్లి, భూ నాదిపూర్, పాతపల్లి,



తిప్పాయిపల్లి గ్రామాలలో నాయకులు మెగా రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులు ప్లేట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల, మున్సిపాలిటీ గ్రామాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కే.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు రామన్ గౌడు, షాహినా బేగం, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, జగదీశ్వర్ రెడ్డి, బీరం రాజశేఖర్ రెడ్డి, వీరస్వామి నాయుడు, భగవంతు, వనం మల్లేష్, బాలరాజు పాల్గొన్నారు.

రైతు డిమాండ్ డేను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరు

జనవరి 9న ఇండియా డిమాండ్ డేగా జరపాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం, జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ఆత్మకూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్, టీయూసీఐ జిల్లా కోశాధికారి సి.రాజు, ఏఐకేయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య మాట్లాడుతూ బీజేపీ 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసుల అనుకూలంగా మద్దతు ధరలు రైతు పెట్టుబడిపై 50శాతం కలిపి నిర్ణయిస్తామని హామీ ఇచ్చి వచ్చిన కూడా ఇట్టే ఆమె అమలు చేయకపోగా రైతుల నడ్డి విరిచే విధంగా మూడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలను తీసుకు వచ్చారు. దీనికి వ్యతిరేకంగా దేశ రైతాంగం ముఖ్యంగా హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల రైతులు 13 నెలలుగా ఢిల్లీలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తే ఆ సందర్భంగా సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి రైతన్న క్షమాపణ చెప్పి కార్పొరేట్ వ్యవసాయం చట్టాలను వెనక్కి తీసుకొని రైతు సంఘాల డిమాండ్ అయినటువంటి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేస్తామని ఉద్యమ సందర్భంగా రైతులపై అయినటువంటి కేసులను రద్దు చేస్తామని, ఉద్యమ సందర్భంగా మరణించిన అమర రైతు కుటుంబాలను ఆదుకుంటామని తదితర డిమాండ్లను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయకుండా మళ్లీ దొడ్డిదారిన కార్పొరేట్ చట్టాలను అమలు చేసే రకంగా కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఇలాంటి రైతులు వేట విధానాలను విడనాడి రైతులకు ఇచ్చిన రాతపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ



ప్రకారము రైతు భరోసాను రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు రూ.12వేలు ఇస్తామని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడం, రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయకుండా హామీలల్లో కోతలు విధించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు పంటలకు రూ.15వేల చొప్పున రైతు ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం, జిల్లా నాయకులు బి.చింతలన్న, మనివర్ధన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీయం గోదాముకు పూర్తి భద్రత కల్పించాలి

- జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి

ఈవీయం గోదాముకు పూర్తి భద్రత కల్పించాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈవీయం గోదాం భద్రత విషయంలో మాస వారి తనిఖీల్లో భాగంగా బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం పక్కన ఉన్న ఈ.వి.యం గోదామును కలక్టర్ పరిశీలించారు. రిజిస్టరు, గోదాం సీలు పోలీస్ భద్రత అంశాలను పరిశీలించారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

హత్య కేసులో నిందితునికి జీవిత కారాగార శిక్ష, జరిమానా



నవతెలంగాణ-వనపర్తి రూరల్ /ఆత్మకూరు

హత్య కేసులో నిందితునికి జీవిత కారాగార జైలు శిక్షతోపాటు రూ.7వేల జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలకిష్టపూర్ తండాకు చెందిన మూడవత్ మన్నెమ్మను ఆమె భర్త గోపాల్ నాయక్ పెట్రోల్ పోసి తగలబెట్టి చంపినందుకు ఆమె కొడుకు కృష్ణ ఫిర్యాదు మేరకు నవంబర్ 5, 2020న ఆత్మకూరు ఎస్సై ముత్తయ్య కేసు నమోదు చేశారు. ఈమె డిసెంబర్ 20, 2020న మరణించింది. ఆమె ఇచ్చిన మరణ వాంగ్మూలంపై విచారణ జరిపగా ఇప్పుడు ఉన్నటువంటి సీఐ శివకుమార్, ఎస్సై నరేందర్ ఆదేశాల మేరకు కోర్టు లైజెనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ రాజేందర్లు సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ప్రాసిక్యూటర్ గోపాల్ రెడ్డి వాదనలు వినిపించారు. నేరస్తులపై నేరం నిరూపణ అయినందున జిల్లా న్యాయమూర్తి ఆర్.సునిత ఈ కేసులో నిందితునికి శిక్ష విధించారు. ఈ కేసులో నేరస్థునికి శిక్ష పడటంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించారు. త్వరలోనే రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

11న ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పెబ్బేరు

శ్రీరంగాపురం మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 11వ తేదీన శ్రీరంగాపురం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు పలస శంకర్ గౌడ్ తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు ఎలాంటి ఇంటర్వ్యూ లేదని ముగ్గులు వేయడానికి ఎవరి కలర్స్ వారే తెచ్చుకోవాన్నారు. ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు తృతీయ బహుమతి రూ.2వేలు ఉంటుందని ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక గిఫ్టులు ఉంటాయన్నారు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు ముగ్గుల పోటీలు ఉంటాయని, మిగతా వివరాలకు 966313784, 9440093014 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రైతులను నట్టేట ముంచారు

- బీఆర్ఎస్ మండల నాయకులు ఎండి.సర్దార్

నవతెలంగాణ-వీపనగండ్ల

రైతు భరోసా పేరిట రూ.15వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి రైతులను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ మండల నాయకులు ఎండి.సర్దార్ అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో అమలు కాని హామీలను గుప్పించారని, రైతు భరోసాను రూ.12వేలతో సర్ది పెట్టారన్నారు. ఇప్పటికీ వానకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టిందన్నారు. ఇప్పటికి చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. ఉచిత విద్యుత్ సైతం వేలాదిమంది అర్హులకు ఇంకా అందలేదన్నారు. మహిళలకు రూ.2500 ఖాతాలో జమ చేయలేదని, చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వానికి, తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు.

బీఆర్ఎస్ నిరసన

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశం, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు విస్మరించినందున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇతన మాట ప్రకారం రైతులకు రైతు భరోసా ఎకరానికి రూ.15వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చే హామీని పదైదు వేల అని చెప్పే చివరికి రూ.12వేలు ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు. అనంతరం మండల తహసీల్దార్ షేక్ చాంద్ పాషాకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కోటేశ్వర్, మాజీ సర్పంచ్, నాయకులున్నారు.



నవతెలంగాణ 3
నాగర్‌కర్నూల్
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు **https://tgcet.cgg.gov.in** ద్వారా ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 1వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్‌లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మంలోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్‌ఓఈలలో 8వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సీఓఈలో 9వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గజమాలతో ఎమ్మెల్యేకు ఘన సన్మానం..



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని రాచూరు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు గుంన్నెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో గజమాలవేసి ఘనంగా సన్మానించారు. ఎన్నేళ్లుగా గ్రామస్తులు బీటీ రోడ్డు నిర్మాణం రాచూరు గ్రామస్తుల కల అని దానిని నెరవేర్చేందుకు నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులందరం ఎల్లకాలం రుణపడి ఉంటామని గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆదాయం రోజుకు లక్ష

- 28 రోజుల హుండీ లెక్కింపులో 28, లక్షల 99 వేల ఆదాయం



నవతెలంగాణ-అచ్చంపేట

ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని అటవీ ప్రాంతంలో వెలిసిన మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆదాయం రోజుకు లక్ష రూపాయల చొప్పున వస్తుంది. డిసెంబర్ నెలలో వారం రోజులపాటు ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. 28 రోజులకు సంబంధించిన హుండీని దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో మంగళవారం లెక్కించారు. రూ.28 లక్షల 99వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ దేశవత్ రాములు, ఈఓ రంగాచారి వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులకు నిత్యాన్నదానం అమలు చేస్తున్నమని తెలిపారు. భక్తుల వసతులు సౌకర్యాల కోసం అభివృద్ధి పనులు నిర్వహిస్తామని వారు తెలిపారు. హుండీకి పదర ఎస్సై సద్దాం పోలీస్ భద్రత కల్పించారు.

సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవతో కొల్లాపూర్ పట్టణంలోని అన్ని వార్డులలో టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద 40 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగింది. అట్టి అభివృద్ధి పనులలో భాగంగా నేడు 5వ వార్డులో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వైస్ చైర్మన్ మహమూదా బేగం ఖాదర్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో కొల్లాపూర్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పసుపుల నరసింహ, కాంగ్రెస్ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, నాయకులు, వార్డు ప్రజలు ఉన్నారు.

గ్రంథాలయాలే విజ్ఞాన సముపార్జన కేంద్రాలు

- గ్రంథాలయ చైర్మన్ రాజేందర్



నవతెలంగాణ-బిజినేపల్లి

రోజురోజుకు మానవ జీవనశైలి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో సంచలన మార్పులు చోటు చేసుకోవడంతో భవిష్యత్తు తరాలకు గ్రంథాలయాలే విజ్ఞాన సముపార్జన కేంద్రాలుగా విరాజిల్లుతాయని గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్‌ను బిజినపల్లి మండలం శాయినిపల్లి మాజీ సర్పంచ్ దంపతులు అవంతి శంకరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. శాయినిపల్లి గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు సహా య సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నదమ వుతున్న గ్రామ యువత తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కస్తూర్బా పాఠశాలకు కంప్యూటర్ అందజేత



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని బాలికల కస్తూర్బా పాఠశాల విద్యార్థుల, ఆఫీసు అవసరాల రీత్యా రత్నగిరి ఫౌండేషన్ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ జూపల్లి జగన్ మోహన్ రావు సహకారంతో కంప్యూటర్, బ్యాటరీలను కన్వీనర్ కేతూరి ధర్మతేజ బుధవారం ఫౌండేషన్ కార్యాలయంలో పాఠశాల బృందానికి అందజేశారు. అనంతరం కేతూరి ధర్మతేజ మాట్లాడుతూ పాఠశాల అవసరాల కొరకు, విద్యార్థులకు కంప్యూటర్‌తో ఏమైనా పనిపడితే టౌన్ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని తెలుసుకొని కంప్యూటర్‌ను అందజేశామని ఇంకేమైనా పాఠశాలకు అవసరమైతే మా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ సువర్ణ, ఉపాధ్యాయురాలు మంజూల, హేమలత, ఫౌండేషన్ సభ్యులు సాయి చరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులో పడి వీధి కుక్క మృతి

- ఆందోళన పడుతున్న గ్రామస్తులు

తిమ్మాజిపేట : మండల కేంద్రం నుంచి ఎదురేపల్లి వైపు వెళ్లే మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో కుక్క పడి మృతి చెందింది. మురుగు వాసన రావడంతో సమీపంలో ఉన్న హోటల్ యజమాని గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో గ్రామపంచాయతీ సిబ్బంది వచ్చి మృతి చెందిన కుక్క కళేబరాన్ని తీసివేశారు. అటుగా ప్రయాణిస్తున్న ఎదురేపల్లి గ్రామస్తులు అదే నీటిని తాగుతున్నామని తమకు ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో ఈ సంఘటన జరిగిందని ప్రజలు మండిపడుతున్నారు.

'రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి'

ఊరుకొండ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని.. గత 13 నెలలుగా రైతన్నలను తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని, వెంటనే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలని ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల పక్షాన ప్రజలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులుకు అందజేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేసి రైతు సంఘాన్ని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు గడ్డం మహేందర్, బాలస్వామి గౌడ్, రాజ్ నారాయణరెడ్డి ఉన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

మండలంలోని తర్నికల్ గ్రామం నుండి శ్రీరామ్‌నగర్ వరకు బీటీ రోడ్డును మంజూరు చేసినందుకు తర్నికల్ మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పవన్ కుమార్ రెడ్డి కృషి వల్ల బీటీ రోడ్డు మంజూరు కావడం జరిగిందని శ్రీరామ్ నగర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్, తిరుపతయ్య, మురళి, భిక్షమయ్య తిరుపతి, రవి, మల్లేష్, సుల్తాన్, పరశురాములు, శ్రీను, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

మినుముల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు





నవతెలంగాణ-పెంట్లవెల్లి

ప్రభుత్వం మినుముల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం ఎస్.హనుమంతు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఈ చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులు మినుము పంట ఎక్కువగా సాగు చేస్తారు. ప్రభుత్వం స్పందించి మినుముల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలన్నారు. రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మహంకాళమ మిట్ట దగ్గర ఉన్న 14 ఎకరాల భూమిని ఇంటి స్థలాల కోసం కొనుగోలు చేశారని ఇంటి స్థలం లేని పేద ప్రజలకు తక్షణ మే పంపిణీ చేయాలని, అలాగే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. లేని యెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలం దరిని సమీకరించి ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి. ఈశ్వర్, మండల నాయకులు హనుమంతు ఎల్లగౌడ్, తిమ్మస్వామి, చిట్టెమ్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని వెంటనే ఎకరాకు రూ.15వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శివ వర్మ, మండల నాయకులు సలాం, అశోక్, జల్లాపురం సురేందర్, బాలు నాయక్, సత్యం, వెంకటస్వామి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం ప్రతి రైతుకు ఎకరానికి రూ.15వేలు రైతు భరోసా కింద ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి
- నమూన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ





నవతెలంగాణ-బిజినేపల్లి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం మాడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం శాయిన్‌పల్లి గ్రామ సమీపంలోని మార్కండేయ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంపుల ట్రయల్ రన్‌ను, కొనసాగుతున్న పనులు పరిశీలించి మాట్లాడారు.సంక్రాంతి తర్వాత ఉప ముఖ్యవ మంత్రి భట్టి విక్రమార్క, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలచే ప్రాజెక్టును ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అప్పటి లోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలని కేఎల్ఐ ఈఈ పార్థసారథి, హెచ్ఎస్ కంపినీ జీఎం సుబ్రమణ్యంలను ఆదేశించారు. ఇప్పటికే రెండు ట్రయల్ రన్ విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ.76 కోట్ల అంచనాతో పనులు చేపట్టి ఎన్నికల ముందు కేవలం రూ.4కోట్ల నిధులు విడుదల చేసి 80శాతం పనులు పూర్తి చేశామని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే త్వరగా నిధులు విడుదల చేసి ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేపట్టినట్టు తెలిపారు. భూసేకరణలో నిర్వాసితులైన రైతులందరికి న్యాయమైన పరిహారం అందించేలా నిదులు విడుదల చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల్లోని నిజమైన లబ్దిదారులందరికీ ఆరు గ్యారంటీలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట శాయిన్‌పల్లి సర్పంచ్ అవంతి శంకర్, మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు తిరుపతయ్య, మార్కెట్ డైరెక్టర్ వాల్యనాయక్, మిద్దె సూరి మార్కెట్ డైరెక్టర్ నజీర్ హరీష్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి.ముక్తార్, బంగారి పర్వతాలు, రాంచందర్ నాయక్, నగేష్, బాలపీరు, కత్తె ఈశ్వర్, లేట్ల బాలస్వామి ఐలీల్, శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీఓ కతలప్ప, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కుపేదలందరికీ ఇండ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే కూచికుళ్ల రాజేష్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామరెడ్డి, దానం బాలరాజ్, శ్రీనివాస్ బహదూర్, భాస్కర్ రెడ్డి, నాగసాయిలు, బెన్నీ, ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

'చెంచుల భూములు గిరిజనుల పోరాట ఫలితమే'



నవతెలంగాణ-కొల్లాపూర్

చెంచుల భూములు చూపించడం గిరిజన సంఘం పోరాట ఫలితంగానే న్యాయం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వారం రోజుల కిందట అమరగిరి ప్రాంతంలోని చెంచుల భూ పంపిణీ సమస్యల పట్ల సమస్యలను కనుక్కొని వాటిని పరిష్కరించేందుకు వారిని సమీకరించి తహసీల్దార్ కార్యాలయం దగ్గర చెంచులకు పట్టాలిచ్చి భూమి చూపించకుండా ఫారెస్ట్ అధికారులు ఇబ్బందుల గురి చేయడం పట్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వారికి వినతిపత్రం ఇచ్చారు. వాటి ఫలితంగా నేడు అమరగిరి సమీపంలో పచ్చర్ల బండ ప్రాంతంలో చెంచు వారికి భూములు ఫారెస్ట్ అధికారులు పట్టాలిచన వారికి భూమి చూపించడం, గిరిజన సంఘం ఫలితమే. అదేవిధంగా గ్రామాల్లో చాలామంది భూములు లేక ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న చెంచులు ఉన్నారు. వారికి కూడా భూములు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. లేదంటే గిరిజన సంఘం ఆధ్వర్యంలో చెంచు లను సమీకరించి మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ వెంకటయ్య, ఎన్జీవో మహేష్, మల్లెల వెంకటస్వామి, తిరుపతయ్య, చంటి, వెంకటేష్, అమరగిరి మాజీ ఉపసర్పంచ్ మల్లయ్య తదితరులు ఉన్నారు.

ప్రమాదంలో ఒకరు మృతి.. • కేసు నమోదు

నవతెలంగాణ-కల్వకుర్తి

మండలంలోని లింగసానిపల్లి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు డాక్టర్ కిందపడి తెలకపల్లి మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన చింతల తిరుపతయ్య(50) అనే వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి 8గంటల సమయంలో కల్వకుర్తి నుంచి తెలకపల్లి వైపు ట్రాక్టర్ పై వెళ్తుండగా అకస్మాత్తుగా జారి టైర్ కింద పడడంతో ఆయన మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన విలేజ్ బుక్ కీపర్ మదన్మోహన్ మంగళవారం హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందాడు. ఈ సందర్భంగా బుధవారం సీపీఐ(ఎం) నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ, డి.శివయ్య, పి.రవి, కార్తీక్ తదితరులున్నారు.

నైపుణ్య విద్య బోధనతో ఉత్తీర్ణత పెంచాలి

- రాష్ట్ర ఇంటర్మీడియాట్ డిప్యూటి డైరెక్టర్ లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-బిజినేపల్లి

విద్యార్థుల వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు నైపుణ్య విద్యాబోధన చేపట్టాలని కళాశాల అధ్యాపక బృందాన్ని రాష్ట్ర ఇంటర్మీడియట్ డిప్యూటి డైరెక్టర్ లక్ష్మారెడ్డి ఆదేశించారు. మండలంలోని పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులను, రికార్డులను పరిశీలించి మాట్లాడారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు అదనపు తరగతులు తీసుకోవడంతో పాటు వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



అలాగే ఈఏపీసెట్ నిర్వహించి ఉన్నత విద్యాభ్యాసం చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్, అధ్యాపకులు కళాశాలకు నూతన భవనం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు మదన్ మోహన్ రెడ్డి, ఎండి.గౌడ్, గోపి, బండి నరసింహ, వెంకటయ్య, పద్మజ, వినోద్, రామకృష్ణ, రాములు, రేవతి, సిబ్బంది రాంమోహన్, విజయలక్ష్మి, నిజాముద్దీన్, సాయిలు, బాలమ్మ, రాజు తదితరులు ఉన్నారు.

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ మీడియట్ విద్య డిప్యూటి డైరెక్టర్ లక్ష్మారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్ కమీషనర్ కృష్ణ ఆదిత్య 90రోజుల ప్రణాళిక లో భాగంగా కళాశాలను తనకి చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం ప్రార్థనలో పాల్గొని విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలని అందరుబాగా చదివి ఐపీఈ మార్చి-2025లో ఉత్తీర్ణులు కావాలని ఈఏపీసీఈటీ, నీట్ టీటీసీ ప్రవేశ పరీక్షలలో సీట్లు సాధించాలని కోరారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో కలిసి, చర్చించి కాలేజ్ డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు కళాశాల అభివృద్ధికి కృషి చేయమని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ కళాశాల సమస్యలను డీడీ దృష్టికి దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం చేయాలని ఆమె కోరారు.

'సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి'





నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ మాధవరెడ్డి కోరారు. పట్టణంలోని వైఆర్ఎం డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని వాటి పట్ల ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలని కోరారు. గుర్తుతెలియని వ్యక్తులు మనకు ఫోన్ చేసి సమాచారం అడిగితే ఎలాంటి బ్యాంకు సమాచారం గానీ వ్యక్తిగత సమాచారం గానీ ఇవ్వరాదని సూచించారు. ఎవరైనా సైబర్ నేరగాల చేతిలో మోసపోతే 100తో పాటు 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని డ్రగ్స్ అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లుగాని, డ్రగ్స్ సేవిస్తున్నట్లుగాని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆరోగ్యమైన సమాజం నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే భవిష్యత్తు ఎంతో బాగుంటుందని చెప్పారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అప్రమత్తత అవసరమని ఎస్సై బి.నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యా సంస్థలో జూనియర్ కళాశాల విద్యార్థులకు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్‌ల గురించి తెలకపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మర్యాద ప్రకాష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

11న గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ అచ్చంపేటకు రాక

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ నెల 11వ తేదీన అచ్చంపేటకు మహాత్మా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ రానున్నారని రిటైర్డ్ ప్రొఫెసర్, గాంధీ స్మారక నిధి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ తెలిపారు. గాంధీ స్మారక నిధి, గాంధీ కింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాపు బాటలో సత్యశోధన 1000 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తిచేసుకుని, 100వ రోజు అచ్చంపేటలో నిర్వహించే బాపు బాటలో సత్యశోధన యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు జాతిపిత మహాత్మా గాంధీ, కస్తూర్బా గాంధీ ముని మనవడు తుషార్ గాంధీ రానున్నారని రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి, బాపుబాటలో సత్యశోధన అనే కార్యక్రమం ద్వారా 100 రోజులు 1000 కిలోమీటర్లు పాదయాత్రను పూర్తి చేసుకుంటున్న డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర వంద రోజుల పాటు, వెయ్యి కిలోమీటర్ల మేర ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గం, పట్టణాలు, అనేక గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, యువకులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను కలుసుకోవడం చాలా సంతోషం, సంతృప్తిని ఇచ్చిందన్నారు. గత సంవత్సరం అక్టోబరు 2న అలంపూర్‌లోని జోగుళాంబ ఆలయం నుంచి ప్రారంభ మైన బాపు సత్యశోధన యాత్రను పిల్లలు, రానున్న తరాల భవిత కోసం నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 11వ తేదీ శనివారం ఉదయం 11గంటలకు అచ్చంపేట పట్టణంలో నిర్వహించే బాపు బాటలో సత్యశోధన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి హాజరవుతారని, ఈ కార్యక్రమానికి గాంధేయవాదులు, యువతీ, యువకులు, విద్యార్థులు, ప్రజలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై బాపుబాటలో సత్యశోధన యాత్ర ముగింపును విజయవంతం చేయాలని డాక్టర్ శివార్చక విజయ్ కుమార్ కోరారు.

మహిళా రైతు లావణ్యకు రాష్ట్రపతి నుంచి ఆహ్వానం



నవతెలంగాణ-తెలకపల్లి

ఈ నెల 26న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు 'ఎటు హోం రాష్ట్రపతి' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కార్వంగా గ్రామానికి చెందిన సేంద్రీయ వ్యవసాయ మహిళా రైతు కే.లావణ్య రమణారెడ్డికి భారత రాష్ట్రపతి నుంచి ఆహ్వానం రావడంతో ఆ ఆహ్వాన పత్రికను మహిళ రైతుకు బుధవారం సాయంత్రం అందజేసినట్లు నాగర్‌కర్నూల్ సబ్ డివిజన్ అధికారి సృజన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఎంవో మహిమూద్ ఖాన్, బ్రాంచ్ పోస్టుమాస్టర్లు ప్రియాంక, జి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫోటోగ్రఫీలో.. గోల్డ్ మెడల్ సాధించిన పెద్దకొత్తపల్లి వాసి



పెద్దకొత్తపల్లి : హుస్సేన్ ఖాన్ ఏడవ జాతీయ వర్క్‌షాప్ జనవరి 5, 6 తేదీలలో ఒడిస్సా రాష్ట్రంలో ఫోటోగ్రఫీ వర్క్‌షాప్ నిర్వహించారని ఈ ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లో మండలానికి చెందిన ఎస్ఎల్ స్టూడియో నిర్వాహకుడు అవగారి లింగం పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించినట్లు మండల ఫోటోగ్రఫీ యూనియన్ నాయకులు మిత్ర స్టూడియో రాజు, శ్రీనివాస ఫోటో స్టూడియో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒడిస్సా రాష్ట్రంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లోఅంతరించకపోతున్న గిరిజన జాతి నందు బోండా తెగకు చెందిన వారి యొక్క సంప్రదాయాలు వేషధారణ నృత్య జీవనశైలి విధానాలపై ఒడిస్సా పరిసర ప్రాంతాలలో ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌ను నిర్వహించగా ఈ వర్క్‌షాప్‌లో వివిధ రాష్ట్రాల ఫోటోగ్రాఫర్లు 100మంది పాల్గొన్నారని వారు తెలిపారు. హుసేన్ ఖాన్ ఫోటోగ్రఫీ వారి ఆధ్వర్యంలోని నిర్వాహించిన ఫోటోగ్రఫీలో మండలానికి చెందిన ఎస్ఎల్ స్టూడియో అవగారి లింగం గోల్డ్ మెడల్ సాధించారని వారు తెలిపారు. నిర్వాహకులు ఎస్వీ రమేష్, రవి, రామకృష్ణలు పెద్దకొత్తపల్లికి చెందిన అవగారి లింగంకు గోల్డ్ మెడల్ అందించారని అందుకు పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ఫోటోగ్రావర్‌లు, గ్రామ పెద్దలు గ్రామస్తులు రాజకీయ నాయకులు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - నారాయణపేట

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల ప్రవేశాల కోసం ప్రభు త్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాల బాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 1వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకు నేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుం దని అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలి దొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగి లో ఎస్.ఓ.ఈ లలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగు నూరు లోని సీ.ఓ.ఈ లో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మా పూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు.

చైనా మాంజ నిషేధం : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా పరిధిలో చైనా మాంజపై నిషేధం విధించడం జరిగిందని, జిల్లా లో ఎవరైనా చైనా మాంజ అమ్మిన, దాని వలన ఎవరికైన ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనతో హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనామాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో పక్షులు, సాధారణ ప్రజలు ప్రమాదానికి గురవుతారని, అదేక్రమంలో గాలి పటాలు ఎగుర వేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు లేకపోలేదని పేర్కొన్నారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొను గోలు చేసినా చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, , వినియోగిస్తున్న డయల్100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ ఎస్పీ కోరారు.

ముగ్గుల పోటీలు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ లో భాగంగా(%GFO% 2.0)డిపో వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు గ్రౌండ్ స్కూల్ విద్యార్థినులు, డిపో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. వారికి కేటాయించిన స్థలంలో రంగురంగుల ముగ్గులు వేశారు. డిపో మేనేజర్ లావణ్య, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ షేక్ జానీ , మెకానికల్ ఇన్‌చార్జీ చంద్ర నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి ఆర్టీసీ డీఎం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌చార్జి వహీద్, కంట్రోలర్ ఆంజనేయులు, రవికుమార్, చాంద్ పాషా, సెక్యూరిటీ కానిస్టేబుల్ మహమ్మద్ ఖాజా, సల్మాన్ డిపో ఉద్యోగులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మోనో ప్రకారం..
మధ్యాహ్న భోజనం అందించాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ - నారాయణపేట

మోనో ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా పాలనతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ విద్య రంగాన్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించకుండా కనీసం గుడ్లని కూడా అందించే పరిస్థితి లేదని అన్నారు. ఈ విషయమై వర్కర్స్‌ను ప్రశ్నించగా తమకు బిల్లు రావడంలేదని, గుడ్లను పెట్టమని చెబుతున్నారని అన్నారు . ఇప్పటికైనా విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యా హ్న భోజనం అందించాలని, లేనిచో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు స్వప్న, తార, రేణుక తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై కళా ప్రదర్శన



నవతెలంగాణ - నారాయణపేట

కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు.. ఆర్ టీ ఓ సహకారంతో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖఅధికారి సూచనల మేరకు.. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బుధ వారం ఆర్టీవో కార్యాలయ ఆవరణలో బస్సు, లారీ, జీపు డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు, రోడ్డు ప్రమాదాలపై కళాకారులు ఆట పాటల ద్వారా అవగాహన నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్టులు వేసుకోవాలని, వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ ఓ మేఘా గాంధీ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర నరసింహ, ఎర్ర బాలయ్య, చల్లా లక్ష్మి, అరుణ, సుగుణ, రాధా జ్యోతి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి మల్లు విక్రమార్క అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజా భవన్ నుండి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవ రాజన్, ట్రాన్స్ కో సీఎం డి.కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని , అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసు కునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్ల లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్లలో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రేడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగా వాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉం టుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది .భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలో నుంచి కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 36 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 150 ఎకరాలను గుర్తించి ఈ నెల 20 లోపు నివేదికలు అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ట్రైని కలెక్టర్ గరిమా నరుల ఆర్.డీ.ఓ. రాం చందర్ ,డీ.ఆర్.డీ.ఎ. మొఘలప్ప తదితరులు పాల్గొన్నారు.

రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ పాఠశాలలలో రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలను చివరగా ఏ అధికారి విజిట్ చేశారని హెచ్ఎం ను అడిగి తెలుసుకున్నారు. చివరగా ఎంపీడీఓ పాఠశాలను విజిట్ చేసినట్లు హెచ్ఎం కలెక్టర్‌కు వివరించారు. విజిటర్ రిజిష్టర్‌ను చూశారు. కానీ అందులో ఎంపీడీఓ విజిట్ చేసినట్లు సంతకం లేకపోవడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎవరైనా జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాఠశాల విజిట్ కు వస్తే వారితో రిజిష్టర్ లో సంతకాలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్ టేస్ట్ రిజిష్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిష్టర్, స్టూడెంట్ ఫుడ్ కమిటీ రిజిస్టర్, స్టాక్ రిజిష్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం టేస్ట్ చేసిన తర్వాత భోజనం ఎలా ఉందో రిమార్క్ ను రిజిస్టర్ లో రాయాలన్నారు. గుడ్, యావరేజ్, నార్మల్ ఇలా మూడు రకాల అభిప్రా యాలను తప్పనిసరిగా రాస్తేనే మరుసటి రోజు ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటారని చెప్పారు. మెను పట్టికను చూశారు. 6వ తరగతి గదిలోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చోవడం చూసి విద్యార్థులకు సరిపడా బెంచీలు లేవా అని ప్రశ్నించారు. ఒక్కో తరగతిలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, తెలుగు, ఇంగ్లీష్ తరగతులను కంబైండ్‌గా నిర్వహించడం వల్ల బెంచీలు సరిపోవడం లేదని హెచ్ఎం తెలిపారు. అయితే ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు ? ఎంత మంది గైర్హాజరు అయ్యారో బోర్డు మీద రాయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలపై అంతస్తులో గల ఓపెన్ హాల్ ఎందుకు తాళం వేశారని అడిగారు.. ఓపెన్ హాల్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తనకు బిల్లు చెల్లించలేదని హాల్‌కు తాళం వేసుకుని వెళ్లారని డీఈఓ గోవింద రాజులు కలెక్టర్ కు సూచించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లు ఇచ్చినా, ఇవ్వక పోయినా తాళం వేసుకుని వెళ్లరాదని, వెంటనే హాల్ ను తెరి పించి విద్యార్థులకు అందుబాటులోకి తీసు కురావాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాఠ శాలలో బియ్యం బస్తాలను కలెక్టర్ పరిశీలించారు. బియ్యం, వంటకు వినియోగించే సరకులను నిల్వ ఉంచే గది ఎల్లపుడూ శుభ్రంగా ఉండేటట్లు చూడా లన్నారు. రాగి జావ సామాగ్రిని కలెక్టర్ పరిశీలిం చారు. స్టాక్ నిల్వ ఉంచే గదిలో సెల్ఫ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గత నెల బియ్యం స్టాక్ ఎప్పు డూ వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. అనం తరం వంటగది లోకి వెళ్లిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు వండు తున్న అన్నం, పప్పు ను చూసి మెనూ ప్రకారం పప్పుతో పాటు కర్రీ కూడా వండాలని ఎందుకు వండ లేదని ఏజెన్సీ నిర్వహకులను నిలదీశారు. మెనూ ప్రకారమే బిల్లులు తీసుకుంటున్నారని..అలాంటప్పుడు మెనూ ప్రకారం అందించాలని చెప్పారు. తమకు గత ఆరు నెల లుగా బిల్లులు రాలేదని వంట ఏజెన్సీ నిర్వాహకులు కలెక్టర్ కు తెలపడంతో సంతృప్తి చెందని

కలెక్టర్ ఎన్ని సంవ త్సరాలుగా ఏజెన్సీ నడుపుతున్నారని కలెక్టర్ ప్రశ్నిం చగా 20 సంవత్స రాల నుంచి నడుపుతున్నట్లు ఏజెన్సీ నిర్వాహకురాలు చెప్పడంతో 6 నెలల బిల్లులు రాకపోతే మెనూ ప్రకారం భోజనం పెట్టరా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ పాటించని ఏజెన్సీ నిర్వాహకురాలికి మోమో జారీ చేయాలని డీఈఓను ఆదేశిం చారు. మొత్తం పాఠశాల విజిట్లకు సంబం ధించిన అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించి, పూర్తి స్థాయిలో రిపోర్ట్ తనకు ఇవ్వాలని డీఈఓ ను ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీత, పాఠ శాలల మధ్యాహ్న భోజన నిర్వహణ సమన్వయకర్త యాదయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.





క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండలం పరిధిలోని ఎగ్లాస్పూర్ గ్రామంలో బీరప్ప గుడి వద్ద జై మాదాసి కురువ, జై మాదాసి కురువ నినాదాలు చేస్తూ, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మాదాసి కురువ రాష్ట్ర నాయకులు బండారి మల్లేష్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర సంఘం నాయకులు బండారి మల్లేష్ మాట్లాడుతూ కురువ కులం బీసీలో లేదు, మాదాసి కురువ ఎస్సీలో ఉంది కనుక తమ కులానికి అన్యాయం చేయకుండా, ఆర్డీవో నుంచి కాకుండా తహసీల్దార్, నుంచి ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, నర్సింలు, నరేందర్, నరేష్ ,మల్లప్ప, చిన్న రాములు, మాదాసి కురువ కులస్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

- మండల ప్రత్యేక అధికారి ఉమాపతి



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వండించాలని మండల ప్రత్యేక అధికారి ఉమాపతి అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పులిమామిడి గ్రామంలోని కోట పేట ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీవో ధనంజయ గౌడ్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండించి బియ్యాన్ని కూరగాయలను అలాగే మధ్యాహ్న భోజనానికి పరిశీలించారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలోని రిజిష్టర్లను పరిశీలించారు. పాఠశాలల వంట నిర్వాహకులు అధికారులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వండించిన తమ రావలసిన బిల్ బిల్లులు సకాలంలో వచ్చేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. కోట ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వంటగది సరిగ్గా లేదని, పాఠశాలకు కాంపౌండ్ వాల్ సౌకర్యం లేదని, పేట ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలో కిచెన్ వంటగది లేదని ఉపాధ్యాయ బృందం , వంట నిర్వాహకులు అధికారులు దృష్టికి తీసుకుని వచ్చారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ .. ఒకరు మృతి



నవతెలంగాణ - గట్టు

ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని ఓ వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వివరాలు ఇలా ఉన్నాయి రోడ్డుపై నీరు పోస్తుండగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. మాట మాట పెరిగి ఒకరిపై ఒకరు గొడవ దిగి అల్లావుద్దీన్ కు తలకు బలమైన గాయం కావడంతో ఆయన గట్టు పోలీస్ స్టేషన్ సమాచారం అందించారు. ఈ విషయాన్ని అల్లావుద్దీన్ బంధువులు తెలుసుకొని రాయచూర్ నుంచి మాచర్ల గ్రామానికి చేరుకొని ఇక్కడ మస్తాన్ కుటుంబం పై దాడి చేసే ప్రయత్నంలో మస్తాన్ కుటుంబ సభ్యులు కత్తితో రాయిచూర్ పట్టణానికి చెందిన సికిందర్ 25 కత్తితో దాడి చేయగా ఆయన చికిత్స నిమిత్తం రాయచూర్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గట్టు పోలీస్ వివరాలు అడుగుదామని కాల్ చేస్తే ఫోన్ బిజీ , లిఫ్ట్ చేయడం లేదు . గ్రామంలో గద్వాల సీఐ, మల్దకల్, అయిజ ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది గ్రామానికి చేరుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

కిడ్నాప్ కేసు ఛేదించిన పోలీసులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆపద సమయంలో పోలీస్ వారు అందించిన తక్షణ సేవలను ప్రజలు గుర్తించి సంతృప్తి వ్యక్తపరచడం ఎంతో అభినందనీయం అని ఎస్పీ టీ శ్రీనివాస రావు అన్నారు. సోమవారం శాంతి నగర్ పట్టణానికి చెందిన కిరణం వ్యాపారి రమేష్ కిడ్నాప్ కేసును కేవలం 8 గంటలలో ఛేదించిన సందర్భంగా బాధితుడి కుటుంబ సభ్యులు, సన్నిహితులు బుధవారం జిల్లా ఎస్పీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిడ్నాప్ అయిన సంఘటన వివరాలు, పోలీస్ వారిని సంప్రదించిన అంశాలను బాధితుడిని, వారి భార్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ కిడ్నాప్ అయిన భర్త నుంచి ఫోన్ రాగానే భార్య అనుమానాస్పదంగా భావించి వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వడం అభినందనీయం అని, వెంటనే పోలీస్ వారిని సంప్రదించడం ద్వారా పోలీస్ అధికారులు, సిబ్బంది,ఐటీసెల్ సిబ్బంది ఎంతో శ్రమించి కేవలం 8 గంటలలో హైదరాబాదు వెళ్లి కేసును ఛేదించగలిగారని అన్నారు. ఇలా సమస్యలు వచ్చినప్పుడు ప్రతి మహిళ పోలీస్ స్టేషన్ ను గుర్తించుకొని వచ్చి జరిగిన అన్యాయం పై ధైర్యంగా ఫిర్యాదు ఇవ్వగలగాలని అప్పుడే వీలైనంత త్వరగా పోలీస్ యంత్రాంగం సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మిస్సింగ్ కేసులలో ముఖ్యంగా మహిళల మిస్సింగ్ కేసులలో పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తమై ఛేదించి విదంగా కృషి చేస్తుందని అన్నారు.

కిడ్నాప్ కేసు వివరాలు..

శాంతినగర్ టౌన్ కు చెందిన కిరణం షాప్ యాజమాని మలే రమేష్ బాబు కు తాను అప్పు ఇచ్చిన నూగల రామయ్య బావమరిది శ్రీనివాస్ ను అంటూ ఒక వ్యక్తి ఫోన్ చేసి మీకు మా భావ ఇవ్వాల్సిన అమౌంట్ వడ్డీ తో ఇస్తామని సోమవారము పోన్ చెయ్యగా అతను మాటలు నమ్మి రమేష్ బాబు హైదరాబాదు వెళ్లి అక్కడకు వచ్చాను అని పోన్ చెయ్యగా తాను రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో ఉన్నానని నాగోల్ చౌరస్తా కు వెళ్లు అక్కడ మా తమ్ముడు ఉంటాడు డబ్బులు ఇస్తాడు అని చెప్పగా వారి మాటలు నమ్మిన రమేష్ బాబు ఆరంఘర్ చౌరస్తా నుంచి నాగోల్ కు వెళ్లగా అక్కడకు ఒక వ్యక్తి వచ్చి శ్రీనివాస పంపించాడు అనీ రమేష్ కు చెప్పి ఆదిత్య నగర్ లో ఉన్న ఇంటి వద్దకు వచ్చి డబ్బులు తీసుకుని వెళ్లమన్నాడు అని చెప్పి రమేష్‌ను తిసుకొని ఆటోలో ఒక ఇంటికీ వెళ్లడం జరిగింది. ఇక్కడికి వచ్చాక ఇంట్లో నలుగురు వ్యక్తులు మంకీ క్యాపులు మరియు బ్లాక్ స్వెటర్స్ వేసుకొని ఉన్న వ్యక్తులు రమేష్‌ను గట్టిగా పట్టుకొని కుర్చీలో కూర్చోబెట్టి చేతులు, కాళ్లను తాడుతో కట్టి రూంలో బంధించి చేతులతో కొట్టి ఫోన్ తీసుకొని మాకు డబ్బులు అవసరం ఉన్నాయి వెంటనే రూ.50 లక్షలు కావాలి. మీకు తెలిసిన వాళ్లతో తెప్పించు లేదంటే నిన్ను చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. మరల కొద్దిసేపటి తర్వాత నీకు తెలిసిన దోస్తులు ఎవరైనా ఉంటే రూ.10 లక్షలు క్యాష్ తెప్పించు లేదంటే ట్రాన్స్ఫర్ చేయించు అన్ని చెప్పగా రమేష్ స్నేహితులైన శివ నారాయణ కి ఫోన్ చేసి పది లక్షలు తీసుకొని హైద్రాబాద్ కి తీసుకొని రమ్మని చెప్పించారు. రమేష్ భార్య సుభాషిణి కు అనుమానం రాకుండా ఉండడం కోసం వాళ్ల రమేష్ నెంబర్ నుంచి తన భార్య ఫోన్ కి ఫోన్ చేయించి నాకు ఫిట్స్ వచ్చి కింద పడిపోయినాను.. ఏమి కాలేదు డాక్టర్ వద్ద చూయించుకుని వస్తానని చెప్పమని చెప్పగా రమేష్ అదే విధంగా తన భార్యతో ఫోన్లో చెప్పించారు. ఇట్టి విషయంలో భార్యకు అనుమనం రాగ వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు ఇవ్వగా శాంతి నగర్ ఎస్సై సంతోష్ ఇట్టి విషయం శాంతి నగర్ సీఐ టాటా బాబు, డి.ఎస్పి మొగిలయ్య,జిల్లా ఎస్పీ కి తెలియజేయగా జిల్లా ఎస్పీ వెంటనే ఇన్వెస్టిగేషన్ ప్రారంభించిన కేసును ఛేదించాలని అధికారులను ఆదేశించారు. రమేశ్ ఫోన్ కాల్, ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో వారి లోకేషన్‌ను శాంతి నగర్ పోలీసులు గుర్తించి ప్రత్యేక వాహనంలో ఇద్దరు కానిస్టేబుళ్ల ను అక్కడకు పంపించి రమేష్‌ను బంధించిన ఇంటిని చేరుకున్నారు. పోలీసులను చూసిన నిందితులు కొందరు పారిపోగా ఇద్దరినీ అదుపులోకి తీసుకుని మళ్లీ కారులో బాధితుడిని తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు తీసుకున తక్షణ చర్యలతో బాధితుడు ,కుటుంబ సభ్యులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
గురువారం | జనవరి 09, 2025 | www.navatelangana.com

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు..

ప్రతి ఒక్కరూ పాటుపడాలి



- చిన్నారులతో వెట్టిచాకిరీ చేయిస్తే క్రిమినల్ కేసులు
- 11 మంది బాలలకు విముక్తి
- ఎస్పీ టీ .శ్రీనివాస రావు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

18 సంవత్సరాల లోపు బడి ఈడు కొచ్చిన పిల్లలు బడిలో ఉండాలని, జిల్లాలో ఎవరైనా బాల బాలికలను హోటల్స్ , షాప్స్‌లలో చిన్నారులను బాలకార్మికులుగా పనిలో పెట్టుకున్న, వ్యవసాయ , ఇతర పనులలో పెట్టుకున్న అట్టి వారి పై కఠినంగా వ్యవహరించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ టి . శ్రీనివాస రావు తెలిపారు. జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్ - XI బృందం రోడ్డుపై భిక్షాటన చేస్తున్న చిన్నారులను, హోటల్స్, షాప్స్, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో పని చేస్తున్నా బాల కార్మికులను , తదితర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలను గుర్తించి తల్లిదం డ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపిం చడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ స్మైల్-XI బృందం బుధవారం నిర్వహి ంచిన తనిఖీలో గద్వాల మండలం కుర్వపల్లి గ్రామ శివారులో పరుశురాముడు అను భూ యజమాని తన మిరప చేనులో బాల , బాలికలతో పనులు చేస్తుం డగా ఆపరేషన్ బృందం ఇన్‌చార్జి ఎస్సై కేశవ రావు, లేబర్ అధికారి- మొహిన్, ఐసీడీఎస్ అధికారి లక్ష్మీ దేవి, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి- కళావతి, ఎన్‌జీఓ లత, పోలీస్ బృందం వారిని పట్టుకొని విచారించగా స్కూలు మాని రూ.250లకు మిరప చేనులో బాల కార్మికులుగా పని చేయించుకుంటున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. బాలకార్మిక చట్టం ప్రకారం నేరం అని ఆపరేషన్ స్మైల్ బృందం తీసుకువచ్చి సీడబ్ల్యూసీ ముందు హాజరుపరచి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ చేసి తిరిగి స్కూల్‌కు వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరుష రాముడు పై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాట , వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, ఆపరేషన్ స్మైల్ బృందానికి ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు



నవతెలంగాణ - ధరూర్

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధ వారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు నిబం ధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ...రోడ్డు భద్రత నియమాలను సరిగా పాటించ కపోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదం జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు నిబం ధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి వాహనదారుడు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెంట్, కారు తదితర ఫోర్ వీలర్ వాహనాలపై వేళ్లేటప్పుడు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే శిక్షార్హులు అని, అతివేగం అనర్థానికి దారితీస్తుందని పేర్కొ న్నారు. ట్రాఫిక్ నిబంధనలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. 18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలను తోలొద్దని,మేజర్లు మాత్రమే వాహ నాలు తోనాలని లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపకుండా ఉండాలని ఇది ప్రతి విద్యార్థితల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు వివరించాలని తెలిపారు. విద్యార్థి దశ కీలకమని ఆ దశలోనే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత స్థాయిలకు ఎదిగినప్పుడే అందరు గౌరవిస్తారని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ల భాస్కర్ , ఉస్సేన్,ట్రాఫిక్ సిబంది రమేష్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ ప్రతిభా పరీక్ష విజయవంతం



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఎల్ టీ ఏ వారి ఆధ్వర్యంలో బుధవారం ఇంగ్లీష్ ప్రతిభా పరీక్ష , ఆంగ్ల ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠ శాలల 8,9 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా ప్రతిభ పరీక్ష విభాగంలో మొదటగా శివమణి -జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టు , సెకండ్ ఉమ - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచర్ల , మూడో బహుమతి హెచ్ రాజు-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఉపన్యాస పోటీల విభాగంలో మొదటి బహుమతి పవిత్ర జడ్.పీ.హెచ్.ఎస్ ఇందువాసి, రెండో బహుమతి గీతాంజలి జెడ్పీహెచ్ఎస్ ఆలూరు, మూడో బహుమతి శివమణి జెడ్పీహెచ్ఎస్ , గట్టు రెసిడెన్షియల్ విభాగం నుంచి మొదటగా స్రవంతి కేజీబీవీ గట్టు , రెండో బహుమతి ప్రణీత కేజీబీవీ గట్టు, మూడో బహుమతి కావేరి కేజీబీవీ గట్టు కైవసం చేసుకున్నారు. విజేతలకు ప్రశంసా పత్రాన్ని మండల విద్యాధికారి నల్లా రెడ్డి అందజేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ పోటీ స్ఫూర్తి కలిగి ఉండి మండలానికి పేరు ప్రతిష్టలు సాధిస్తారని ఆశిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. విజేతలు జనవరి 21న జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ నరసింహులు గౌడ్, రమేష్ కుమార్ , రాజేష్ కుమార్,చంద్రశేఖర్,జంగం శివ,నరసింహులు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వైకుంఠ ఏకాదశి సందర్భంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పీజేపీ క్యాంప్ కాలనీలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) సందర్భంగా ఆలయంలో ఏర్పాటుచేసిన "ఉత్తర ద్వారం" ద్వార వైంకుఠ వాసుని దర్శనం చేసుకొవాలని శేష చార్యులు తెలిపారు. : కార్యక్రమ వివరాలు..ఉదయం 4-35గంటలకు శుప్రభాత సేవతో అభిషేకం, అలంకారణ. ఉదయం 5-45 గంటలకు ఉత్తర ద్వార దర్శనం పారంభమవుతుందని తెలిపారు.

ఇసుక ట్రాక్ట పట్టివేత

నవతెలంగాణ - గట్టు

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్‌లను బుధవారం గట్టు పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపిన వివరాల మేరకు... గట్టు మండలం బలిగెర గ్రామా నికి చెందిన హన్మంతుకు రెండు ట్రాక్టర్లలో బలిగెర గ్రామ శివారులో ఇసుక నింపుకొని వస్తుండగా గస్తీ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ల తనిఖీలు చేశారని పేర్కొ న్నారు. అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయుల సమావేశం

నవతెలంగాణ - మల్దకల్

ప్రాథమిక , ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం మండల వనరుల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ ప్రతి స్కూల్లో పిల్లల వివరాలు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసి ఏపీపీఏఆర్ జెనరేట్ చేయాలని సూచించారు. పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని ప్రధానోపా ధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరేష్, హెచ్‌ఎంలు, ఎమ్మార్సీ సిబ్బంది, వెంకటేష్, సీఆర్పీ పరమాన్న పాల్గొన్నారు.



సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి : ఎంఈఓ



నవతెలంగాణ - మల్దకల్

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు సోహన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ అనే అంశంపై విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందించేందుకు 21 రకాల కృత్యాలను పవన్ కుమార్ బృందం నేర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ మాట్లా డుతూ రోబోటిక్ అంశంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంను వివిధ కృత్యాల ద్వారా అందులో ఉపయోగించే సెన్సార్స్, కాంపోనెంట్స్‌పై వివరంగా తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి మల్దకల్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసుకున్నందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సాంకేతిక నిపుణులు పవన్ కుమార్ బృందం ,పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి , జాకీర్ హుస్సేన్, ప్రదీప్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- ఎస్.హెచ్.జీల ద్వారా సోలార్‌పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రగతిపై సమీక్ష
- వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధ వారం ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రి యపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధి లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిది ద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ లెక్కన ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని అన్నారు.దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూ ములను గుర్తించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రా యపడ్డారు. తద్వారా సోలార్ విద్యుత్ అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టలతో విస్తరించిన భూములు అత్యధి కంగా ఉన్నందున వీటి పైన పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను పరిశీలిం చాలన్నారు. దీనివల్ల ప్రభుత్వ భూములను పరిరక్షిం చుకునేందుకు కూడా అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు. అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరిగేలా ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ బీ.ఎం. సంతోష్, అదనపు కలెక్టర్ నర్సింగరావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. తిరుపతిరావు, అడిషనల్ పీడీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల/ అయిజ రూరల్

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదేశించారు. బుధవారం అయిజ కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జనరల్ వార్డ్, ఫార్మసీ, ల్యాబ్ వంటి విభా గాలను తనిఖీ చేసి, ఆసుపత్రి సేవలు, ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రిఫరల్ రిజిస్టర్, ప్రతి రోజు నమోదవుతున్న ఔట్‌పేషెంట్ల వివరాలు తదితర అంశాలను అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్య కేంద్ర సిబ్బందితో సమావేశమై రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశిం చారు. ఆసుపత్రి వసతులు, వైద్య పరికరాలను సక్ర మంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు, ఇతర పరీక్షలను వేగంగా పూర్తి చేసి తక్షణ రోగనిర్ధయం చేయాలని ఆదేశించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో అవసరమైతే గద్వాల జిల్లా ఆసుపత్రికి రిఫరల్ అందించాలని సూచించారు. ఔట్ పేషెం ట్లకు సమగ్ర వైద్య సేవలు అందించడంతో పాటు, అన్ని చెకప్లు వంద శాతం పూర్తి చేయాలని అధికా రులను ఆదేశించారు. ఆసుపత్రిలో నీటి సమస్యతో పాటు చిన్న చిన్న పనులన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అదనపు 30 పడకల వార్డు నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్ పనులపై అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అవసరమైన ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐజా నుంచి అలంపూర్ చౌరస్తా రహదారి పరిస్థితిని పరిశీలించారు. రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని, పనులను పూర్తి చేసేలా పరిశీలన నిర్వహించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డీ.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, డాక్టర్ విష్ణు, టీ.ఎస్. ఎం.ఐ.డీ.సీ ఈ.ఈ జైపాల్ రెడ్డి, రహీ మొద్దీన్, ఆర్ అండ్ బీ ఈఈ ప్రగతి, కిరణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధ వారం అయిజ మున్సిపాల్టీలో వివిధ అభివృద్ధి పను లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పెండింగ్ పనులను నాణ్యతతో కూడిన విధంగా పూర్తి చేయా లని ఆదేశించారు. పెద్దవాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించి, అంబేద్కర్ చౌక్ నుంచి ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌కి నేరుగా వెళ్లే రహదారిని మూసివేసి ట్రాఫిక్ కోసం డివైడర్ ఏర్పా టు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. ప్రజల రాక పోకలలో ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్ పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. మార్కెట్‌కి అనుబంధంగా ఉండే ప్రవేశ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గద్వాల నుంచి అయిజ వరకు రోడ్డు మరమ్మతులు పరిశీలించి,రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. గద్వాల,ఐజా మునిసిపాలిటీలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రహదారులు, సీసీ రోడ్డు పనుల ప్రస్తుత స్థితిని చూసి,ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనులను సమాంతరంగా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. గద్వాల, అయిజా ప్రవేశ దారుల వద్ద ఉన్న రహదారి పనులను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పూర్తిచేయాలని సూచించారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న, మున్సిపల్ కమీషనర్ రాజయ్య, ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రగతి, కిరణ్ కుమార్, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఇందిరా మహిళ శక్తి, పీఎంఎంఎస్‌వై పథకం ద్వారా జిల్లా మహిళా సమైక్య సభ్యురాలు గద్వాల జిల్లాలోని ధరూర్ మండల పరిధిలోని రేవుల పల్లి గ్రామానికి చెందిన తెలుగు విజయలక్ష్మీ ఎంపిక కావడంతో రూ.10 లక్షల 38 వేల మత్స్యకారుల వాహనము సబ్సిడీ ద్వారా రూ. 6 లక్షల రూపాయలు సబ్సిడీ రూ.4 లక్షల ముప్పై ఎనిమిది వేలు చెల్లించిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మత్స్యకారుల చాపల వాహనమును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అహర్ని శలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి , ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మహిళలకు ఆర్థికంగా నిలవడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మహిళా సమైక్య లో మహిళలు ఎదగడం వల్ల ఆ కుటుంబం కూడా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారుల సంబంధించిన కాకుండా ఇంకా పలు రకాల చిన్నచిన్న కుటీర పరిశ్రమలు, హోటల్స్, టిఫిన్ సెంటర్స్ ద్వారా మహిళలు పలు రంగాలలో రాణించాలని, అప్పుడే అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని, వారు కూడా సొంతంగా వ్యాపారం చేసి సొంత పైన నిలబడి అవకాశం ఉంటుం దన్నారు. భవిష్యత్తులో గద్వాల ప్రాంతానికి మరికొన్ని అవకాశాలు ఇందిరా మహిళా శక్తి అవకాశాలు వచ్చే విధంగా తనవంతు కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా చాపల విక్రయ వాహనాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాలైన సౌకర్యాలతో జనం ఎక్కువగా ఉండే ప్రదేశంలో ఏర్పాటు చేసుకొని ఆర్థిక ంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్ , కౌన్సిలర్ శ్రీను, నాయకులు గోవిందు, ధర్మ నాయుడు, భగీరథ వంశీ, కొత్త గణేష్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంగీత, జిల్లా అధికారులు, బ్యాంకర్ అధికారి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కింద పడి బాలిక మృతి



నవతెలంగాణ - గట్టు

మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బాలిక బుధవారం మధ్యాహ్నం ట్రాక్టర్ కిందపడి మృతి చెందింది.ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బాలిక రిషిక (4) ఇంటి ముందు రోడ్డు పక్కన ఆడుకు ంటుండగా ఇంటి పక్కన బోయ సత్తెమ్మ కొత్త ఇల్లు కట్టుచున్నది. ఆ ఇంటికి ఇటుకలు దింపుటకు వచ్చిన కే ఈ 36 టి సి 9808

ట్రాలీ నెంబర్ ఏపీ 04 ఆర్ 2098 ట్రాక్టర్ వెనుకకు అతివేగంగా.. అజాగ్రత్తగా నడపడం వలన అట్టి ట్రాక్టర్ ట్రాలీ ఎడమ వైపు టైర్ కింద పడి తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వడ్డేపల్లి మండలంలోని శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదవ తరగతి యాక్షన్ ప్లాన్ పై అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధానోపాధ్యాయులు, విద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మండలాలవారీగా విద్యార్థుల ఉత్తమ ఫలితాల కోసం చేపడు తున్న యాక్షన్ ప్లాన్, తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వివరాలను అడిగి తెలుసు కున్నారు. జిల్లా అక్షరాస్యతలో పురోగతి సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష లలో జిల్లా 32వ స్థానంలో ఉన్నామని, ఈ సంవత్సరం కనీసం 8 స్థానాలు మెరుగుపరచి ఉత్తమ స్థాయిలో నిలవాలని లక్ష్యంగా పెట్టుకుని ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల ప్రిపరేషన్ కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, గత సంవత్సరాల ప్రశ్నాపత్రాలను అధ్యయనం చేయించాలన్నారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని,రెండు నెలల కఠిన సాధనతోనే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రతీ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి,10/10 జీపీఏ సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, ఉపాధ్యా యుల కొరతను డీ.ఎస్సీ,విద్యా వాలంటీర్ల ద్వారా నియమించడం జరిగింద న్నారు. పాఠశాల స్థాయిలో విద్యా నాణ్యత, భోజనాల నిర్వహణ వంటి అంశా లను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని మండల విద్యాధికారులు, ప్రధానో పాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డీ.ఈ.ఓ అబ్దుల్ ఘని, అన్ని మండలాల విద్యాధికారులు ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - మల్దకల్

సంక్రాంతి పండుగ సందర్భంగా మల్దకల్ మండలకేంద్రంలో ప్రీమి యర్ లీగ్ - క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి బుధ వారం ప్రారంభించారు. ఈసందర్భంగా మండల నాయకులు, క్రికెట్ క్రీడాకారులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాల్లో కూడా నైపుణ్యత కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తులో ఇండియా క్రికెట్ టీమ్‌కు కూడా సెలెక్ట్ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యం రెడ్డి , విక్రమ్ సింహరెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, పీఏసీఎస్ వైస్ చైర్మన్ విష్ణు, సీనియర్ నాయకులు చక్రధర్ రెడ్డి, అజయ్, వెంకటేశ్వర్ రెడ్డి వెంకటన్న , నరేందర్, మధు, చంద్రశేఖర్ , లక్ష్మన్న , సవారన్న కురుమన్న, నారాయణ, ఆంజనేయులు, జీవన్ రెడ్డి ఆంజనే యులు , పరశురాముడు , భగీరథ వంశీ, కిరణ్ , బద్రి, మహేష్ , జిల్లా యూ త్ కాంగ్రెస్ సెక్రటరీ ప్రవీణ్, మండలం యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప, నాయ కులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలి : డాక్టర్ ప్రేమ్ కుమార్

నవతెలంగాణ - ఇటిక్యాల

జోగుళాంబ గద్వాల్ జిల్లా లో పంటపొలాల్లో పనిచేసే దినసరి కూలీల కూలి రేట్లు పెంచాలనీ సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ బుధవారం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)కు వినతి పత్రం సమర్పించారు. సంవత్సరాల నుంచి దినసరి కూలీ లు తక్కువ కూలి కి పనిచేస్తున్నారని..వారి జీవితం మొత్తం పొలాల్లోనే గడిచి పోతుందనీ పేర్కొన్నారు. కూలీలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.